## నిర్మాతలసంఘ ప్రోత్సాహం

కార్యదర్శి పేరిట శాండ్‌హర్‌స్ట్ బిల్డింగ్, సర్దార్ పటేల్ రోడ్, బొంబాయి-4 కు దరఖాస్తులు పెట్టుకోవచ్చు. ముందుగా ఉత్తరం రాస్తే దరఖాస్తు ఫారాలు పంపిస్తారు. అందులో వారుకోరిన వివరాలన్నీ ఇచ్చి, దానికి రెండుఫోటోలు (ఒకటి ఫ్రంట్‌వ్యూ, ఇంకొకటి ప్రొఫైల్) జతపరచి పంపించాలి.

*     *     *

విజయవాడలో ఈనెల 15 నుండి 21 వరకూ ఆర్. కె. ఫిలింస్ చలనచిత్రోత్సవం జరిగింది. ప్రేమలేఖలు, జాగ్ తేరహో, శ్రీ 420, బూట్‌పాలిష్, ఆవారా, బర్సాత్ చిత్రాలను ప్రదర్శించారు. జెక్ ఉత్సవంలో 'జాగ్ తేరహో' బహుమతి నందుకున్నందుకు, నిర్మాత రాజ్‌కపూర్ గౌరవార్థం ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ★

## రాజమండ్రిలో నాటకోత్సవాలు

ఈ నెల తొలి వారంలో, లలితకళా నికేతన్ ఆధ్వర్యాన రాజమహేంద్రవరాన భారీఎత్తున నాటకోత్సవాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పట్టణాల నుండి నటకసంఘాలు వచ్చి ఈ ఉత్సవంలో పాల్గొన్నాయి. వారంరోజులు ఊరంతా కలకలలాడింది, నాటక, నాటికాపోటీలలో అందరు ఉత్సాహంగా పాల్గొని, పురజనులకు విందువంటిది చేశారు ప్రేక్షకులు పుష్కలంగా హాజరై, ఉత్సవాలను జయప్రదం చేశారు. నాటకపోటీలకు, 'నాటకకళ' రచయిత మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, వేదుల జగన్నాథరావు రోహిణి గారలు న్యాయమూర్తులుగా వ్యవహరించి సర్వజనామోదకరంగా తీర్పులనిచ్చి బహుమతులు నిర్ణయించారు.

ఈ క్రింది వారికి బహుమతులు లభించాయి.

### నాటకాలు

ప్రదర్శన ఇన్‌స్పెక్టరు జనరల్ (రాఘవ కళాసమితి), రచన రెంటాల

రచన: నిజరూపాలు. కొర్రపాటి గంగాధరరావు.

నటుడు: శ్యామసుందర్ (బాపట్ల- నిజరూపాలు నాటకంలో).

నటి. కుమారి శాంత (భవశేశ్వరం-కావ్య శ్రీ వాసిన 'ప్రతిష్ఠ'లో)

### నాటికలు

ప్రదర్శన 'ఈరోజు (బ్రాకెట్టు)'-పీపుల్స్ అకాడమీ, విజయవాడ. (రచయిత కె. అప్పలస్వామి)

రచన 'మన స్వత్వాలు' - భమిడిపాటి రాధాకృష్ణ.

నటుడు తాతాజీ ('సమర్పణ' నాటికలో.) నటి. మణికుమారి ('మన స్వత్వాలు' నాటికలో)

ఉత్తమరంగస్థలాలంకరణకు ఇచ్చే బహుమతి, "ఇన్‌స్పెక్టరు జనరల్" నాటక ప్రదర్శకులు రాఘవ కళాసమితి (కాకినాడ)కి లభించింది. ఇదే నాటకంలో ముఖ్యపాత్ర ధరించిన హరనాథరాజు, 'వెంకన్న కాపురం (రచయిత ఎం లింగమూర్తి)లో సింగరాజు నాగభూషణం గారలకు ప్రత్యేక బహుమతులు ఇచ్చి గౌరవించారు.

### సన్మానం

వీరందరికీ, చలనచిత్ర నిర్మాత పొన్నలూరి (భాగ్యరేఖ) వసంతకుమారరెడ్డి గారు 'రోలింగ్ కప్‌లు' బహూకరించారు.

ఆనాడు జరిగిన సభలో, ప్రముఖచలనచిత్రనటుడు ఎస్. వి. రంగారావుకు సన్మానం జరిగింది ఆస్థానకవి. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు ఆయనకు నటసమ్రాట్ బిరుదు ప్రదానంచేసి గౌరవించారు. అనంతరం, నాటక రచయిత కొర్రపాటి గంగాధరరావుకు నటరాజ సన్యాసి రాజుగారు 'రంగరచన ప్రవీణ' బిరుదు నిచ్చి సత్కరించారు ★

## గురుభక్తి

(7-వ పేజీ తరువాయి)

గురించి చెప్తూ పెరటితోట ఉపయోగాల గురించి ఉద్ఘాటించేవాడు గాని ఎప్పుడూ పట్టించుకోలేదు. భార్యతో 'వెంటనే "దామోదరం చేత తెప్పిస్తానుండు!" అన్నాడు. ఆవిడ అలాగే ఉంది!!

దామోదరంతో చెప్పాడు భార్యకోరికను తన కోరికగా! ఆచార్యులువారి ముందు శ్రీరాములవారి ఎదుట ఆంజనేయులులా నుంచున్నాడు దామోదరం. కార్యార్థమై పయనమైన దామోదరాన్ని చూస్తే సంజీవికై బయలుదేరిన హనుమంతులవారు జ్ఞాపకానికి వస్తారు

మర్నాడు దొడ్లో నీళ్ళుపోసుకోబోతున్న ఆచార్యుల మాస్టారుకు దామోదరం పెట్టిన "మాస్టారు" కేక వినపడ్డది. ఆయన ఒక్క ఉదుటన ఇవతలకు వచ్చారు. ఇక ఆచార్యులవారిభార్యచిన్న గుడ్డకట్టుకొని పులుసు కలియబెడుతున్నదల్లా తన "కోరికల పంటలు" వచ్చాయని సంబరపడి, వీధితలుపు వారగా కొంగులాగి ఒకచేతో పట్టుకొని మరోచేత్తో గరిటె పుచ్చుకొని వీధిలోకి చూసింది.

రెండెడ్ల బండివాడు అమాంతం బండిని లేవనెత్తి అరటి పిలకల్ని కుమ్మరించాడు కింద ఒకటికాదు, రెండుకాదు, తోటకు సరిపడే పిలకలు! ఆచార్యులు వారికి నోట మాట పెగలలేదు ఆచార్యుల వారి భార్య కన్నులు చెదిరినట్లు కనపడ్డాయి తనచుట్టూ అరటి పిలకలు గుండ్రంగా తిరుగుతూ "చాకలిబాన" ఆట ఆడుకుంటున్నట్లనిపించింది. దామోదరం, ఒకకాలు ఒక అరటి పిలకమీద రీవిగాఉంచి, మాంత్రికుడులా నుంచున్నాడు!

ఆచార్యుల వారు తువ్వాలుతో ఉన్నట్లుగాని, దొడ్లో నీళ్ళు చల్లారతాయనిగాని ఆయనను, బండివాడు, "నన్ను పంపించడయ్యా" అన్నంతవరకు తెలియదు. "ఏమిటిది?" అన్నట్లు చూశారు బండి అబ్బాయివైపు. బాడుగ డబ్బులు అర్ధరూపాయి ఇమ్మన్నాడు బండివాడు ఇక చేసేదిలేక.. లోపలికి పోయి అర్ధ రూపాయి తీసుకువచ్చి ఇచ్చాడు పోతున్న బండివాణ్ణి ఆపి... "ఇదుగో ఇవి తీసుకుపోయి దూరంగా పారేయి. ఇంకో పావలా ఇస్తాను" అని వేరొక పావలా ఇచ్చాడు. భార్య వారించబోయింది. బండివాడు ముసి ముసి నవ్వులు నవ్వుతూ ఎత్తుకోబోతున్నాడు ఆవిడ కోరిన పంటల్ని. భార్య మాటలు ఖాతరు చేయలేదు. ఆయన చుర్రుమన్నాడు

"లక్క పిడతంతదొడ్డి. ఎందుకు ఇవన్నీ.. నాయనా. దామోదరం వెళ్ళిరా! నీదీ బుద్ధి తక్కువ రెండు పిలకలు పట్రా అంటే లారీకు పట్టుకు వచ్చావు" దామోదరం చిన్నబుచ్చుకొని బాధగా వెళ్ళిపోయాడు.

ఆచార్యులవారు మెట్లుదిగి వచ్చేవ బుల్లి పిలకల్ని రెండు తీసుకొని దొడ్లోకి వెళ్ళిపోయారు విసురుగా! ఆవిడ గభాలున కిందకు దిగి మరోమూడు పిలకల్ని అందిపుచ్చుకొని వంటింట్లో దాచుకొంది!

ఇంతకీ దామోదరం గురుభక్తి మోతాదు మించింది ఆచార్యులవారి దగ్గర! ★

Printec anc Publishec for Nageswara Rac Estates (Private) Ltd, by S Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street Madras-1 Editor S Sambhu Prasad